క్లుప్తంగా

69 మందికి వైద్య పరీక్షలు



టంగుటూరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మాదాసి వెంకయ్య

టంగుటూరు: పంచాయతీ పరిధిలోని పోతుల చెంచయ్య బాస్ట్ కాలనీలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ గౌరవ సలహాదారు, ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యుడు మాదాసి వెంకయ్య 69 మందికి గుండె, చర్మ, కంటి, ఈసీజీ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

96.24 శాతం పోలింగ్ నమోదు

కొండపి (సింగరాయకొండ): నియోజకవర్గంలో పోస్టల్, హోం ఓటింగ్ 96.24 శాతం నమోదైనట్లు కొండపి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1708 ఉండగా 1642 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాలి



మాట్లాడుతున్న చప్పిడి వెంగళరావు

మర్రిపూడి: రాష్ట్రంలోని దళితులు, గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిగా జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. జగనన్న దళిత, గిరిజనులకు చేసిన అభివృద్ధి పథకాలతో ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. జిల్లా ఎస్సీసెల్, వైస్ ప్రెసిడెంట్ పత్రా బంగారం, మాల యువ సేన జిల్లా అధ్యక్షుడు సురేష్, మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్కెపోగు వెంకట్రావు, సర్పంచ్ మేళం శివన్నారాయణ, దుడ్డు యల్లముంద పాల్గొన్నారు.

సురేష్, చెవిరెడ్డిలను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు

కొండపి (సింగరాయకొండ): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండపిలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించుకోడానికి దళితులు కలసికట్టుగా కష్టపడి పనిచేయాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు కోరారు. కొండపి అంబేడ్కర్ నగర్‌లో గురువారం మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలై దళిత ప్రజలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి ని చేయాలన్నారు. కూటమి నాయకులు మాయమాటలు నమ్మకుండా దళితులు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, అంబేడ్కర్ సేవాసమితి కన్వీనర్ చావల సురేష్, మాల యువసేన అధ్యక్షుడు మేడి కొండా విద్యాసాగర్ మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర కో కన్వీనర్ లక్కెపోగు వెంకటరావు, దళిత నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం తెచ్చుకుందాం



వెలిగండ్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేతలు



వీరరాంపురంలో ఎన్నికల ప్రచారంలో నేతలు

హనుమంతునిపాడు: జగనన్న సంక్షేమ రాజ్యం మళ్లీ తెచ్చుకుందామని ఎంపీపీ గాయం సావిత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాలనారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజూ భార్గవి అన్నారు. మండలంలోని వీరాంపురం, వాలిచర్ల, హనుమంతునిపాడు, నందనవనం పంచాయతీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థను తెచ్చి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి ద్వారా ప్రతి ఒక్క ఇంటికి చేరవేసిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి వారితో ప్రభుత్వం ఐదేళ్లలో అందించిన సంక్షేమ పాలను గురించి అవగాహన కల్పించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో అవినీతిరహితంగా పారదర్శకంగా పాలన అందించారన్నారు. నవరత్నాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. కార్యకర్తలను ఇళ్లకు వెళ్లి వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. జగనన్నతోనే ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మహిళా సంఘ అధ్యక్షురాలు కాస్తాల బేబి, ఎంపీటీసీ నారాయణస్వామి, సర్పంచ్‌లు ఆలా శాంతకుమారి, చిన్నమరియబాబు, కత్తి రాజారావు, మాజీ సర్పంచ్ గాండ్ల పర్తి అంజలి, బి.నరసింహులు, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, రమణారెడ్డి, ఆలా శివనారాయణ మహిళలు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలోని తాడివారిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జేసీసీ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచ్ టి.సురేష్ బాబు పర్యటించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి బాస్కరరెడ్డిలను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. నమూనా బ్యాలెట్ పత్రాన్ని చూపించి అవగాహన కల్పించారు. మాజీ సర్పంచ్ యర్రంరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు టి.నాని, గోపాల్, చిట్టి రవి, కృష్ణ, కమాల్, సోము బాలస్వామి, తిరుపాలు, మురళి పాల్గొన్నారు.

పీసీపల్లిలో...

పీసీపల్లి: సంక్షేమ పాలన కావాలంటే తిరిగి జగనన్నను గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయనగర్ కాలనీ, ఎన్‌టీఆర్ కాలనీ, ఆదర్శకాలనీ, వైఎస్సార్ సెంటర్లలో నేతలు పర్యటించారు. మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొండ్రు రాణెమ్మ, సర్పంచ్ మరియమ్మ ఆధ్వర్యంలో పర్యటించారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ పోలు జయరామిరెడ్డి, బోగాల మాలకొండారెడ్డి, అలవల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అన్నపురెడిపల్లి , దాదిరెడ్డిపల్లి, దేశిరెడ్డిపల్లి గ్రామాల్లో, సర్పంచ్ మూలె రాజశేఖర్ రెడ్డి, మూలె నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ముద్దపాడు, మర్రికుంటపల్లి, పెద్దన్నపల్లి గ్రామాల్లో, ఎంపీటీసీ భూమిరెడ్డికొండారెడ్డి, దుంపాలక్ష్మీ సర్పంచ్, దుంపామాల కొండారెడ్డి ఆధ్వర్యంలో చింతగుంపల్లిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. మూలె కొండారెడ్డి, దేవండ్ల కృష్ణ, గోపవరపు చెన్నారెడ్డి, అమర్‌నాథ్, ఆనంద్‌రావు, కొండ్ర నరసింహారావు, వెన్నపూస పిచ్చిరెడ్డి, బుజ్జిరెడ్డి, సగిలి శ్రీను, కదిరి శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



పీసీపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

కూచిపూడిలో వైఎస్సార్ సీపీ ప్రచారం

మర్రిపూడి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కూచిపూడి, చెంచిరెడ్డిపల్లె గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు గురువారం ముమ్మరంగా ప్రచారం చేశాయి. సర్పంచ్ మాచేపల్లి చిన కోటమ్మ హనుమంతరావు, బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఉప్పెలమూరి చెన్నారెడ్డి, ఉండెల ప్రతాప్‌రెడ్డి, యు. కొండారెడ్డి, మడతల శ్రీనివాస్‌రెడ్డి, ఈర్ల కామయ్య, తాళ్ల సిద్దయ్య, గూడలి చైతన్య, యర్రంరెడ్డి మహేష్‌రెడ్డి, బోడెపోగు లూకయ్య పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని కేబీఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కదిరి పార్థసారది, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, దద్దాల సోదరిలు వరలక్ష్మి, పుష్ప, శ్రీదేవి అన్నారు. సీఎస్‌పురం, ఉప్పలపాడుతో పాటు పలు గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేఏసీ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



పామూరు ప్రచారంలో నేతలు

పామూరు: జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు సీఎంగా పట్టం కడదామని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. పామూరులోని ప్రధాన వీధుల్లో గురువారం సాయంత్రం పార్టీ ప్రచార ర్యాలీ అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలుచేస్తున్న పథకాలు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి సుజాత, గట్లావిజయభాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, చల్లా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



సీఎస్‌పురంలో ప్రచారం చేస్తున్న నేతలు

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



టీడీపీ వారిని వైఎస్సార్ సీపీలో చేర్చుకుంటున్న హుసేన్‌రెడ్డి, రామిరెడ్డి



నల్లమడుగుల ఎస్టీకాలనీలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నేతలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని నల్లమడుగుల ఎస్టీకాలనీకి చెందిన 92 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. మాజీ సర్పంచ్ యాటగిరి పుల్లయ్యతోపాటు మొత్తం 92 కుటుంబాల వారికి పార్టీ నాయకులు, కేబీఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కదిరి పార్థసారది, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డిలు పార్టీ కండువా వేసి వారిని వైఎస్సాఆర్‌సీపీలో చేర్చుకున్నారు. పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, సూరిపోగు ఆంథోని, చోడా రవిచంద్రారెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్. రాధాకృష్ణారెడ్డి, కొండా ప్రతాప్‌రెడ్డి, కత్తులపల్లి రమణారెడ్డి, ఇండ్ల బాలయ్య, షేక్.హుస్సేన్, మొగల్ ఫక్రుద్దీన్, రుస్తుం రఫి, ఇలారి ప్రసాద్, తిరుమలయ్య, సవరం నారాయణమ్మ, నారాయణమ్మ, బి.రామిరెడ్డి, బైరెడ్డి శేఖర్, ఎలికా గురయ్య, యం సుబ్బరాయుడు, షేక్.సత్తార్, బి.రమణారెడ్డి, ఎంపీటీసీ, సర్పంచ్, నాయకులు, ఎస్టీకాలనీవాసులు పాల్గొన్నారు.

పామూరు: పామూరుకు చెందిన పలు టీడీపీ కుటుంబాల వారు గురువారం పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఇర్రి కృష్ణారెడ్డి, యాటా రాఘవేంద్ర, చల్లా సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన పుట్లూరి కృష్ణారెడ్డి, సిద్దవటం సురేష్, సిద్దవటం రవీంద్రతో పాటు పలు కుటుంబాల వారికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, ఓగూరి ఏడుకొండలు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎం నారాయణరెడ్డి, రంగారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలోని గుడిపాటిపల్లిలో టీడీపీకి చెందిన పాపాబత్తుని ఎర్రయ్య, పాపాబత్తుని రాజారావులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీటీసీ పాపాబత్తుని నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సైకం వెంకటేశ్వరరెడ్డి, వెన్నా తిరుపతిరెడ్డి, చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పాకలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న పాల్గొన్న బత్తుల సుప్రజ

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

సింగరాయకొండ(మర్రిపూడి): వైఎస్సార్ సీపీ వల్లే కొండపి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగిరేలా సహకరించి ఓటు వేసి గెలిపించాలని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాకల పంచాయతీ పల్లెపాలెంలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్ కుమార్ రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కోడూరి అంకయ్య, ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకర రెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, గొల్లపోతు గోవర్ధన్, పిచ్చిరెడ్డి, పున్నయ్య, బుర్ల భాస్కరరెడ్డి, రోశిరెడ్డి, నాయుడు వెంకటేశ్వర్లు, పసుమర్తి శ్రీహరి, పసుమర్తి శ్రీనివాసులు, రాఘవులు, ఈతముక్కల మాధవరావు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

జరుగుమల్లి (సింగరాయకొండ): నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసి అన్ని గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి ప్రజలకు విజ్ఞప్తి చూస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జరుగుమల్లి మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో తన తండ్రి బాధ్యతలు స్వీకరించిన నాలుగు నెలల్లో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేశారని వివరించారు. గ్రామాల్లో వీధిలైట్లు, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. సర్పంచ్ కె. పున్నారావు, ఉప సర్పంచ్ దుంపా అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ భిక్షాలు, తగరం రూబేస్ తదితరులు పాల్గొన్నారు.



జరుగుమల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి

పథకాలు కొనసాగాలంటే జగనన్న సీఎం కావాలి



17,7వ వార్డుల్లో ప్రచారం చేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ తమ్మినేని సుజాత

- ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగనన్న మళ్లీ సీఎం కావాలని ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని అన్ని వార్డుల్లో, మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేణులు ముమ్మర ప్రచారం చేశారు. పట్టణంలోని 17, 7వ వార్డుల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్, పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి తమ్మినేని సుజాతరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. అర్హతే ప్రమాణికంగా పార్టీలకతీతంగా నవరత్నాల పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల కళ్లలో ఆనందం నింపారని చెప్పారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. అలాగే పట్టణంలోని పలు వార్డుల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలోనే పేద వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్‌రాజు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు రామన బోయిన ప్రశాంతి, వేల్పుల వెంకటేశ్వర్లు, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణా, దేవరాజ్, పోతిరెడ్డి రాజా, ఎస్‌కే జాస్మిన్, దాసరి మురళి, శ్రీరాం సతీష్, దేవకి సత్యావతి, పులి విజయలక్ష్మి, దేవకి రాజీవ్, ఎస్‌కే కరీమున్ ఖాశింసా, పసుపులేటి దీప, ఎస్‌కే ఖాజా, చింతం శ్రీను, జీ అబ్రహాంలింకన్, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, వైఎం రాఘవేంద్రారెడ్డి, నాయకులు డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, కాసు సతీష్‌రెడ్డి, ముత్యాల సుధాకర్‌రెడ్డి, షకీలా, శ్రీదేవి, సుజాత, మహేశ్వరి, సూరసాని రవి, పైడిమర్రి హర్షా, ముత్యాల ధర్మ, పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, రాఘవేంద్ర, సిరుప గోవర్ధన్‌రెడ్డి, ఎస్‌కే జిలాని, ఫయాజ్, ఎస్‌కే రహీం, గృహ సారథులు పాల్గొన్నారు.

ప్రతి పోలింగ్ బూత్‌లో
మెజారిటీపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

సీఎస్‌పురం(పామూరు): ప్రతి పోలింగ్‌బూత్‌లో వైఎస్సార్ సీపీకి మెజారిటీ వచ్చేలా దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. మండలంలోని శీలంవారిపల్లెలోని ఆయన నివాసం వద్ద మండల ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు పోలింగ్ కేంద్రాల వారీగా వచ్చే ఓట్లు, అదేవిధంగా మండలంలో మెజారిటీ తీసుకురావడంపై చర్చించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్ని గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి ఐదేళ్లలో అమలు చేసి పథకాలను వివరించి మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను వివరించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ ఏంజెట్ల నియామకంలో, ఓటింగ్ ప్రక్రియలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, కదిరి వెంకట ప్రకాశ్‌రావు, కదిరి పార్థసారది, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జ్ పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, ఇరగని చలపతిరావు, కే.తిరుపతయ్య, గోను చంద్రశేఖర్‌రెడ్డి, చోడా రవిచంద్రారెడ్డి, జి.రంగారెడ్డి, మునగల నారాయణరెడ్డి, రమణారెడ్డి, యన్.నారాయణ, పులి శేఖర్, పద్మనాభం పలువురు నాయకులు పాల్గొన్నారు.

టంగుటూరులో టీడీపీకి షాక్



టంగుటూరులో పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

టంగుటూరు: నియోజకవర్గంలో రోజు రోజుకీ వైఎస్సార్ సీపీ బలం పెరుగుతోంది. మండలం నుంచి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, సచివాలయ కన్వీనర్ షేక్ ఆషాబీ అధ్యర్యంలో టంగుటూరు రాజీవ్ నగర్, బుచ్చిరాజుపాలెంకు చెందిన 21 కుటుంబాల్లోని 120 మంది గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

కొండపి (సింగరాయకొండ): మే 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కొండపి మాజీ ఎమ్మెల్యే కుమారుడు దివి శ్రీనివాసరావు గురువారం నేతివారిపాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డాక్టర్ ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నమూన పోలింగ్ బ్యాలెట్ ద్వారా అవగాహన కల్పించారు. దివి శ్రీనివాసరావు సతీమణి కవిత, మన్నెం తేజ, తిరుమల బాషా, దివి శ్రీనివాసరావు యూత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న దివి శ్రీనివాసరావు

ఎంపీపీ మాతృమూర్తి బాలమ్మకు నివాళి

సీఎస్‌పురం(పామూరు): ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మాతృమూర్తి మూడమంచు బాలమ్మ (90) దశదినఖర్మ నివాళి గురువారం మండలంలోని చెన్నపునాయునిపల్లెలోని వారి స్వగృహంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పాలుగుల్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైద్యవిభాగం రాష్ట్ర నాయకులు పెరుగు మురళీకృష్ణ, టీయూసీ మేకల బాలుయాదవ్, పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, టీయూసీ నాయకులు మేకల బాలుయాదవ్, వెంకటేశ్వర్లు, తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.